గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎం.ఎస్. రామచంద్ర రావు

క్రిమినల్ అప్పీలు ఎం.పి.నెంబరు.68/2015 మరియు క్రిమినల్ అప్పీలు నెంబరు.3/2015

క్రిమినల్ అప్పీలు నెంబరు.3/2015

తీర్పు:

ఎన్.డి.పి.ఎస్. చట్టము సెక్షన్ 2(బి) (ii) (ఏ)తో చదువబడు సెక్షన్ 8 (సి) క్రింది నేరములపై అప్పీలుదారు-నిందితునకు శిక్ష విధించుచూ, ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష అనుభవించుటకు, రూ.10,000/-లు జరిమానా కట్టుటకు, కట్టనిచో, ఒకనెల సాధారణ జైలు శిక్ష అనుభవించుటకు, అప్పీలు దారునికి శిక్ష వేస్తూ- నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రాపిక్ సబ్ స్టాన్సెస్(ఎన్.డి.పి.ఎస్.) సెషన్స్ కేసు నెంబరు.34/2015లో, వరంగల్,ఎన్.డి.పి.ఎస్. కేసుల, విచారణ స్పెషల్ సెషన్స్ జడ్జి, (1వ అదనపు ప్రత్యేక జడ్జి వరంగల్) యొక్క తేది. 11-11-2014 తీర్పును ప్రశ్నించుచూ ఈ క్రిమినల్ అప్పీలు వేయబడినది.

2. అప్పీలుదారుడు 30-10-2013న అదుపులోనికి తీసుకొనబడినట్లు, బెయిలు పై విడుదల చేయబడలేదని, మరియు ఈ తేది నాటికి కూడా, అతను జైలులో ఉన్నట్లు, క్రింది కోర్టు విధించిన జైలు శిక్ష ఒక సంవత్సరము మాత్రమేనని ఆ కాలమునకే కాకుండా అప్పీలుదారుడు ఎక్కువ అనుభవించి నందున, మరియు జైలు శిక్షను విరుద్ధముగా, నిర్బంధములో అనుభవించిన కాలమునకు, క్రింది కోర్టు పరిహారము అనుమతించలేదనియు, అందువలన అప్పీలుదారుడు విడుదలకు అర్హుడని, అప్పీలుదారుని గౌరవ న్యాయవాది ప్రతివాదన చేసెను.పై వాస్తవము దృష్ట్యా అప్పీలులోని యోగ్యతలలోనికి వెళ్లనవసరం లేదని ఆయన న్యాయముగా పేర్కొనెను.

3. ఎస్.సి.నెంబరు.34/2014 శిక్షాకాలము, ఆయన ఇంతకు ముందు అనుభవించిన నిర్బంధ కాలమును, విచారణ పెండింగులో ఉండగా, పరిహారము అనుమతించుటకు, సి.ఆర్.పి.సి.లోని సెక్షన్ 428 క్రింద, అప్పీలుదారుడు క్రిమినల్ ఎం.పి.నెంబరు.68/2015ను కూడా దాఖలు చెసెను.

4. జైలు శిక్ష విధింపుపై,నిందితుడు అనుభవించిన శిక్షాకాలమునకు పరిహారము కోరుటకు, నిందితునకు హక్కు కలదని, మరియు అప్పీలుదారుని దరఖాస్తును ఆయన పక్షమునకు పరిశీలించవలెనని, గౌరవ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పేర్కొనెను.

5. పైన పేర్కొన్నవాదనలను పరిగణించుచూ 30-10-2013 నుండి శిక్షింపబడిన తేది.11-11-2014 వరకు అప్పీలుదారుడు నిర్బంధములోనే ఉన్నది వివాదాలలో లేదు, మరియు ఈ తేదీకి కూడా జైలులోనే ఉన్నడని, సవాలు చేయబడిన తీర్పులో ఆయనపై విధించబడిన ఒక సంవత్సర కఠిన కారాగార శిక్షకు మించిన కాలము అతను నిర్బంధములో ఉన్నందున, శాసనపరమైన సి.ఆర్.పి.సి. సెక్షన్ 424 యొక్క భాషను అనుసరించి, వరంగల్ కేంద్ర కారాగారము నుండి విడుదల చేయబడుటకు అర్హుడేనని, నా యొక్క అభిప్రాయము.

6. అందువలన, క్రింది కోర్టు విధించిన శిక్షను నిందితుడు అనుభవించినాడను కారణముపై క్రిమినల్ అప్పీలు నెంబరు.3/2015 నిష్ఫలమగుట వలన క్రిమినల్ ఎమ్.పి.నెం.68/2015 అనుకూలముగా పరిష్కరించబడుటకు అర్హమైనదే.

7. ఫలితంగా క్రిమినల్ అప్పీలు పరిష్కరించబడినది. క్రిమినల్ ఎం.పి.68/2015 ప్రార్థించినట్లుగా ఉత్తర్వు ఇవ్వబడినది.

8. ఆ క్రమంలో, ఇతర దరఖాస్తులు ఏవైనా పెండింగులో ఉన్నట్లైతే అవి కొట్టివేయబడినవి.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

న్యాయమూర్తి, ఎం.ఎస్. రామచంద్ర రావు

తేదీ: 11.02.2015

గమనిక: ఈ రోజు సిసి జారీ చేయండి.